విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 19 నవంబర్, 2023 — 8 పేజీలు


# ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల డిమాండ్**
**ఆస్తుల వివరాలు ప్రభుత్వం వద్ద-జిరాక్స్ పేపర్లు ప్రజలకా**
**ఇదెక్కడి న్యాయం ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్**

**విశాలాంధ్ర-కడప రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 విధానంలో ప్రజల ఆస్తులకు భద్రత లేదని దస్తావేజులేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి. వేణుగోపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్, జనసేన జిల్లా కన్వీనర్ సుంకర శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్తార్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి లక్ష్మి రెడ్డిలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పాత రిమ్స్ నందు దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి నగర సమితి ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు ఉల్లి సంజీవ రాయుడు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా దస్తావేజులేఖరులుగా, స్టాంపు వెండర్లుగా ఉన్నవారి ఉపాధిని ఈ ప్రైమ్ 2.0 విధానం వలన కోల్పోతున్నారని ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ఉపాధి తీసివేయడం సరైనటువంటిది కాదని విమర్శించారు. ప్రజలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన ఆస్తులను రిజిస్టర్ చేయించుకున్న తర్వాత దస్తావేజు పేపర్లు లేకుండా కార్డు ప్రైమ్ 2.0లో మెయిల్ ద్వారా తెల్ల కాగితాలలో ప్రింట్ తీసుకోమని చెప్పడం సరైనటువంటి విధానం కాదని ప్రజల ఆస్తులకు భద్రత ఉండదని అన్నారు. మా ఆస్తుల వివరాలు మీ దగ్గర ఎందుకు మీరిచ్చే జిరాక్స్ పేపర్లు మాకెందుకు అని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ శాఖ ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేదని అన్నారు. ఈ విధానం వలన సైబర్ క్రైమ్ ఎక్కువయ్యి ప్రజల ఆస్తుల వివరాలు సైబర్ క్రైమ్ లో మార్పులు చేర్పులు చేయడం జరిగే ప్రమాదం ఉందని ప్రజల ఆస్తులు ధనమాన ప్రాణాలు కోల్పోయేటువంటి పరిస్థితి నెలకొంటుందని ఈ విధానాన్ని అమలుకు ముందు ప్రభుత్వం ఈ విధానం పైన అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వారితో చర్చించి నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేదని అన్నారు. ఈ ప్రభుత్వ విధానం వలన ప్రజలు లేఖర్ల వెండర్ల తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతారని అన్నారు. తక్షణం కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల దస్తావేజులేఖర్లు స్టాంప్ వెండర్లు డిటిపి ఆపరేటర్లు చేయు ఆందోళనకు రైతులను అన్ని వర్గాల ప్రజానీకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు ఎంవి సుబ్బారెడ్డి, తెలుగు రైతు నాయకులు ఇందిరెడ్డి శివారెడ్డి ,మైనారిటీ నాయకులు సలావుద్దీన్, ఎంఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దస్తగిరి ,ఏఐటీయూసీ నాయకులు కేసిబాదుల్లా, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఎస్కె మైనుద్దీన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కానుగల మునయ్య, దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి జిల్లా నాయకులు ప్రొద్దుటూరు కొండారెడ్డి, జమ్మలమడుగు ప్రసాదు, మైదుకూరు శ్రీనివాసుల రెడ్డి, ఓబులేసు, బద్వేల్ వేణుగోపాల్ రామకృష్ణారెడ్డి ఇక్బాల్ భాష లోకనాథం మహేష్ సుబ్బారెడ్డి స్టాంపు వెండర్ల నాయకులు సంఘం సురేష్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, డిటిపి ఆపరేటర్లు, డాక్యుమెంట్ రైటర్లు స్టాంప్ వెండర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నం

**సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ధ్వజం -కలమల్ల రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు పరిశీలన**

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న రోడ్లను బాగుచేయని నేపథ్యంలో సర్వత్రా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర ధ్వజమెత్తారు. శనివారం చంద్ర సారథ్యంలో పార్టీ ప్రతినిధులు మండల పరిధిలోని కలమల్ల రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ఈ రోడ్డు వెంట ప్రయాణం చాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆర్టీపీపీకి వెళ్లే వారు ఈ రస్తా గుండా వెళ్లాల్సి ఉందని గుర్తుచేశారు. వందలాది వాహనాలు సైతం నిత్యం సంచరిస్తుంటాయని ఆయన వివరించారు. అయినప్పటికీ అటు ప్రభుత్వం కానీ ఇటు ఈ ప్రాంతంలోని పరిశ్రమ యాజమాన్యాలు కానీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పరిశ్రమలు సామాజిక బాధ్యతను కూడా మరిచిపోవడం శోచనీయమన్నారు. ప్రాణాంత కంగా మారిన రోడ్డు కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ రోడ్డును బాగుచేయని పక్షంలో సమీపంలోని ఐసీఎల్ సిమెంటు కర్మాగారాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత ఎంవి సుబ్బారెడ్డి, కార్మిక నాయకులు పొన్నా శివయ్య, సాంబశివారెడ్డి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని**

## వార్షిక ప్రణాళికను సిద్ధం చేయండి

**జిల్లా విద్యాశాఖాధికారి రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర ప్రభాకర్ రెడ్డి**

**విశాలాంధ్ర -కడప :** పిల్లల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధికి ఉపకరించే చక్కని వార్షిక ప్రణాళికలను తయారు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవ రెడ్డి , సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో స్మార్ట్ హాలులో వార్షిక బడ్జెట్ ప్రణాళిక 2024-2025 తయారీ పై జిల్లా స్థాయి సమావేశం మండల విద్యాశాఖ అధికారులకు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, సి ఆర్ పి లకు జిల్లా ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసింహ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ రానున్న సంవత్సరానికి పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల ప్రగతికి అవసరమైన వార్షిక ప్రణాళికలను జాగ్రత్తగా తయారు చేయాలని సూచించారు. పిల్లలకు అతి ముఖ్యమైన వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ విద్య హక్కు చట్టానికి అనుగుణంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు చేరువగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు దిశగా ప్రణాళికలు ఉండాలన్నారు.

# జల ప్రళయానికి రెండేళ్లు

**జన హృదయాలలో నేటికీ కన్నీళ్లు -చెయ్యేరు వరదకు రెండేళ్లు పూర్తి -బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం**
**నేటికీ పూర్తి కాని ఇళ్ల నిర్మాణాలు -పూరి గుడిసెలు, తాత్కాలిక గృహాల్లో నివసిస్తున్న వరద బాధితులు**

చెయ్యేరు వరదకు నేటితో రెండేళ్లు "(ఈ నెల 19తో) జవాద్ తుఫాన్ తో ఎగువప్రాంతాల్లో కురిసిన భారీగా వర్షాలతో చెయ్యేరునది భారీగాప్రవహించడంతో అన్నమయ్యప్రాజెక్టులోకి ఊహించని వరద పోటెత్తిన విషయం విదితమే. ఈ వరద బీభత్సంతో రాజంపేట మండలంలోని పలు గ్రామాలు వరద బీభత్సానికి గురయ్యాయి. ఊర్లకు ఊర్లు కొట్టుకు పోవడంతో పాటు పెద్ద ఎత్తునప్రాణ,ఆస్తి, వ్యవసాయ, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అన్నమయ్య ప్రాజెక్టు మట్టికట్ట తెగిన కారణంగా పెద్ద ఎత్తున ఇళ్లు కొట్టుకు పోవడంతో పాటు ఇళ్లు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లోని బాధిత ప్రజలకు ఐదు సెంట్ల స్థలంలో ఇళ్ల నిర్మించి ఇస్తామని ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించి రెండేళ్లు కావస్తున్నా నేటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. దీంతో చెయ్యేరు నది పరివాహక ప్రాంతాల్లో నివాసం వుంటున్న వారు తమ దెబ్బతిన్న ఇళ్లనే పూరిసె గుడిసెలు, తాత్కాలిక గృహాలు నిర్మించుకుని నేటికి జీవనం సాగిస్తున్నారు.ప్రభుత్వం త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి తమను ఆదుకోవాలని వరద ప్రభావితగ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

**విశాలాంధ్ర -రాజంపేట :** జవాద్ తుఫాన్ ప్రభావంతో 2021 నవంబరు 19న సృష్టించిన భీభత్సంతో ప్రధానంగా రాజంపేట మండలంలోని పలు గ్రామాలు మునిగి పోయాయి.. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు భారీగా ప్రవహించిన చెయ్యేరు, ఫించా, మాండవ్య నదులు ప్రవహించాయి. ఆ వరద ప్రభావంతో అన్నమయ్య ప్రాజెక్టు పై పడింది. అప్పటికే నిండుకుండలా వున్న ప్రాజెక్టుకు అదనపు నీరు ఉవెత్తున చేరడంతో అన్నమయ్య ప్రాజెక్టు మట్టి కట్ట (రింగ్ బండ్) కొట్టుకు పోవడంతో ఒక్కసారిగా వరద భీభత్సం సృష్టించింది. వరద నీటి ఉధృతతో దాదాపుగా 39 మంది మృతి చెందగా, పెద్ద ఎత్తున ఆస్తినష్టం వాటిల్లింది. పెద్ద ఎత్తున వ్యవసాయ, ఉద్యానవన పంటలు దెబ్బతినడంతో పాటు మూగ జీవాలు మృతి చెందాయి. . దీంతో వరద బాధితులు దాతల సహాయంతోనే కొన్ని నెలలు జీవనం సాగించారు.వరద బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి వరద బాధిత గ్రామాల్లో సహాయ చర్యలకు ఆటంకం కలిగ కూడదని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పది రోజుల తర్వాత డిసెంబరు 2, 2021న తీవ్ర వరద ప్రభావిత గ్రామాలైన మందపల్లె, పులపత్తూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున రూ.33 మందికి రూ.1.65 కోట్లు పరిహారం అంద చేశారు. వరద బాధితుల గోడును తెలుసుకున్నారు. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవడంతో పాటు ఐదు సెంట్ల స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతామని ప్రకటించారు. జిల్లా అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటన అనంతరం వరదవల్ల ఇళ్లను కోల్పోయిన వారిని గుర్తించింది. పులపత్తూరు, తోగూరుపేట, రామచంద్రాపురం, మందపల్లె, శేషమాంబపురం గ్రామాలకు చెందిన 446 మందికి ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అంద చేసేందుకు గుర్తించింది. వరద సంభవించి సంవత్సరమైనా ఇళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయలేదు. సంవత్సరం తర్వాత 2022 నవంబరు 19న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.22.30 కోట్లు మంజూరు చేసింది. 446 మందికి రూ.22.30 కోట్లతో ఒక్కొక్కరికి 5 సెంట్ల స్థలం చొప్పు రూ.5 లక్షలతో ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయాయి. ఇళ్ల నిర్మాణాలను చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు

## జల ప్రళయానికి రెండేళ్లు

చేయడంలో జాప్యంతో పాటు, మారు మూల ప్రాంతం కావడం, ఇళ్ల నిర్మాణాలకు నిధులు సరిపోవక పోవడం, వివిధ కారణాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. దీంతో వరద ప్రభావిత గ్రామాల ప్రజలు చెయ్యేరు నదిపరివాహక ప్రాంతాల్లో నివాసం వుండి ఇళ్లు కొట్టుకు పోయిన ప్రాంతాల్లోనే పూరి గుడిసెలు, తాత్కాలిక ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. ఇంటి నిర్మాణాలు పూర్తి కాక పోవడంతో వర్షాకాలం, వేసవి కాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### పూర్తి అయిన ఇళ్లు ఏడే

ప్రభుత్వం వరద ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించి, కాంట్రాక్టర్ల ద్వారా ఇళ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టింది. 446 మందికి ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసింది. పులపత్తూరు గ్రామాంలో మూడు లే ఔట్స్ లో 308 గృహాలు, తోగూరు పేటలో 79, రామచంద్రాపురంలో 47, మందపల్లెలో 7, శేషమాంబపురం గ్రామంలో 5 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. మొత్తంగా 446 గృహాలు నిర్మాణంలో వుండగా 3.11.2023 ఆన్ లైన్ గృహ నిర్మాణాల నివేదిక ప్రకారం కేవలం 7 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయి. నాన్ స్టార్టెడ్ గృహాలు 43 , బిలో బెస్మెంట్ లెవెల్ లో56 గృహాలు, బెస్మెంట్ లెవల్ లో 137 గృహాలు, రూఫ్ లెవెల్ లో 76 గృహాలు, , రూఫ్ క్యాస్ట్ (శ్లాబ్) 98 గృహాలు, పూర్తి అయిన గృహాలు 7 , రిమార్క్ 30 గృహాలు వున్నాయి. ఇంటి నిర్మాణాలు నత్తన నడకన నడుస్తున్నాయి. పులపత్తూరు గ్రామానికి చెందిన కె మల్లీశ్వరీ, , కె మౌనిక లు మాట్లాడుతూ ఇప్పటి వరుక ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదన్నారు. వరద ప్రభావంతో కొట్టుకు పోయిన తమ ఇళ్ల వద్దనే తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. విష పురుగులు, ఎండ, వాన లను తట్టుకొని జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు.పులపత్తూరు గ్రామానికి చెందిన శేఖర్ మాట్లాడుతూ వరద భీభత్సంతో కట్టుబట్టలతో బయట పడి సర్వస్వం కోల్పోయామన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరితే ప్రభుత్వం నుండి బిల్లులు రావాల్సి వుందని, మీరేమైనా డబ్బులు ఖర్చు చేస్తున్నారా అంటూ బెదిరిస్తున్నారన్నారు.కాగా ఇంటి నిర్మాణాలు ఆలస్యం, పూర్తి అయిన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలు చెప్పాలని సంబంధిత హౌసింగ్ అధికారిని వివరణ కోరగా మీకు వివరాలు ఇస్తే యాంటీగా వ్రాస్తారని, మాకు వివరాలు ఇచ్చేందుకు పర్మిషన్ లేదని చెప్పడం గమనార్హం.

## వార్షిక ప్రణాళికను సిద్ధం చేయండి

బడి బయట పిల్లలను, దివ్యాంగ విద్యార్థులను, వివిధ రకాల సామాజిక వర్గాలకు చెందిన పిల్లలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన ప్రణాళికల కోసం పాఠశాల అభివృద్ధి కమిటీలతో చర్చించి వార్షిక బడ్జెట్ ప్రణాళికలను తయారు చేయాల్సిందిగా సూచించారు. మొక్కుబడిగా కాకుండా దీర్ఘ దృష్టితో ఆలోచించి తయారు చేసే ప్రణాళికలు మెరుగైన జీవనానికి భరోసానిస్తాయన్నారు.ప్లానింగ్ కో ఆర్డినేటర్ లక్ష్మి నరసింహ రాజు మాట్లాడుతూ ప్రణాళికను కచ్చితమైన సమాచారం తో రూపొందించాలన్నారు. ప్రణాళిక రూపకల్పనలో పాఠశాల, గ్రామ స్థాయి, మండల స్థాయిలో విద్యాశాఖ అనుబంధ శాఖల అధికారులను, సిబ్బందిని సంప్రదించి సహకారం తీసుకోవాలన్నారు. 20 వ తేదీన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు,22,23 తేదీల్లో హాబిటేషన్ స్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక లను ఆమోదింప చేసుకోవాలన్నారు. 24వ తేదీన మండల విద్యాప్రణాళిక తయారు చేసి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం కు పంపాలన్నారు. ప్రణాళికను తయారు చేసుకోడానికి 2022-23 యు డైస్ డేటా ను ఉపయోగించాలని సూచించారు.ఏ ఎస్ ఓ ఇలియాస్ ఖాన్ మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి వచ్చే సమాచారం పక్కాగా ఉంటేనే జిల్లా స్థాయి ప్రణాళిక తయారు అవుతుందన్నారు. పాఠశాల స్థాయి లో వివరాలు కచ్చితమైనవి నమోదు చేయాలన్నారు. గణంకా లను బట్టి వాస్తవ ప్రణాళిక తయారు అవుతుందన్నారు.పాఠశాల విద్యా ప్రణాళికను ఐ ఇ కో ఆర్డినేటర్ కేశవ రెడ్డి, హాబిటేషన్ ప్రణాళికను ఏ ఎల్ ఎస్ కో ఆర్డినేటర్ విశ్వనాథ రెడ్డి, క్లస్టర్ స్కూల్ ప్రణాళికను ఏ ఎస్ ఓ ఇలియాస్ ఖాన్, మండల విద్యా ప్రణాళికను సి ఎం ఓ దశరథరామి రెడ్డి లు వివరించారు.అసిస్టెంట్ లేబర్ కమీషనర్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించే విధానం వివరించారు. ప్రతి ఏడాది సర్వే నిర్వాహస్తామన్నారు. ఓ ఎస్ స్సి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. సి డి పి ఓ సునంద మాట్లాడుతూ అంగన్వాడీ సహకారం అందిస్తామన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు ధన లక్ష్మి,అసిస్టెంట్ ఐఇ కో ఆర్డినేటర్ రమణ మూర్తి, రామాంజులు రెడ్డి, డిఇఓ కార్యాలయం ఏపిఓ జాలాపతి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతారామ కళ్యాణం

**విశాలాంధ్ర-రామాపురం**:మండలంలో ని చిట్లూరు గ్రామం, ఏకిలి పెల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ సీతారామ కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రాతకాలపూజ, ప్రాసోడన్యాసము, గర్తపూజ, నవరత్న పంచలోహ సహిత మంత్రస్థాపనము తదుపరి ఉదయము 5 గం? లకు తులగ్నము నందు దేవతమూర్తులు, శికరప్రతిష్టా బంబకళ న్యాసము, పాణప్రతిష్ట, అలంకరణ, కక్షాబోను దర్శనము కుస్మాండబలి పుర్ణాహరతి, మహానైవేద్యము, మంగళహారతి మంత్రపుష్పము కలన ఉద్వాసన అలయ ప్రదక్షణ కలనజల్ల సంప్రోక్షణ తదుపరి స్వామి వారి కళ్యాణము తీర్ధ ప్రసాద వినియోగము అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## పురాతన నాణేముల ప్రదర్శన

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్** : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 5 వరోజు 18.11.2023 శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప నందు రిటైర్డ్ లైబ్రేరియన్, పురాతణ నాణేముల సేకర్త రంగనాథ్ సేకరించిన పురాతణ నాణెములు, దేశ విదేశ కరెన్సీ మరియు నాణెములు ప్రదర్శన జరిగింది. వయోజన విద్య ఉప సంచాలకులు శ్రీ వెంకట సుబ్బారెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభను ఉద్దేశించి ఉప సంచాలకులు ప్రసంగించారు. పురాతణ నాణేముల సేకరణ ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని, సేకర్త రంగనాథ్ రిటైర్మెంట్ తీసుకున్న తరువాత కూడా అవిశ్రాంతంగా నాణేముల సేకరణ లోనే నిమగ్నమయ్యారని, ఇది ఎంతో మంచి అలవాటు అని ప్రశంసించారు. సభలో పాల్గొన్న స్థానిక కొండాయపల్లి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను మంచి అలవాట్ల పై మోటివేషన్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మరియు వయోజన విద్య ఉప సంచాలకులు పురాతణ నాణేముల సేకర్త రంగనాథ్‌ని మేమెంటో మరియు దుశ్సాలవతో సత్కరించారు. అనంతరం ప్రముఖ గ్రంథాలయ ఉద్యమ నాయకులపై ప్రసంగాలు అనే కార్యక్రమము నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో డా.ఎంవిఎన్ సుధారాణి, తెలుగు లెక్చరర్, డా. చింతకుంట శివారెడ్డి, రిసెర్చ్ అసిస్టెంట్, సీపీ బ్రౌన్ లైబ్రరీ స్వతంత్ర బాబు, తెలుగు పండిట్ పాల్గొని ప్రసంగించారు. డా. చింతకుంట శివారెడ్డి, రిసెర్చ్ అసిస్టెంట్, బ్రౌన్ లైబ్రరీ గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య గురించి మాట్లాడుతూ, ఇండియన్ లైబ్రరీ జర్నల్ అనే పత్రికను స్థాపించి సంపాదకత్వం నిర్వహించారు. వీరి ఆద్వర్యంలో ఆంధ్రదేశములోను, ఆంధ్రేతర తెలుగు ప్రాంతాలలోను, మొత్తం 21 గ్రంథాలయ మహాసభలు నిర్వహించారని పేర్కొన్నారు. కళా ప్రపూర్ణ బిరుదాంకితులు పాతూరి నాగభూషణం గురించి స్వతంత్ర బాబు, తెలుగు పండిట్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడం, వయోజన అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ ను బలోపేతం చేయడం, లైబ్రరీ విద్యను ప్రోత్సహించడానికి గ్రంథాలయ పాఠశాలను స్థాపించడం, విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయాన్ని స్థాపించడం మొదలైన కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి గ్రంథాలయాన్ని చేరువ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, మనోహర్ రావు, జిల్లా కేంద్ర గ్రంథాలయం నుండి లైబ్రేరియన్స్ పవన్ కుమార్, బాబ్జి, సుబ్రహ్మణ్యం, టి.సురేష్, నవాబ్ జాన్, జేమ్స్ , రామ్ ప్రతాప్, సుబ్బమ్మ, శేఖర్ రెడ్డి, రమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నేడు కడప కలెక్టర్ గారి కార్యాలయములోని సభాభావనము నందు మహిళల సాధికారత కార్యక్రమము నిర్వహించ బడుతుంది. 56 వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కడప నగరంలోని విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల (దేశభక్తి గీతాల పోటీలు, చదరంగ పోటీలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, జాతీయ నాయకుల వేషధారణ పోటీలు, చిత్రలేఖన పోటీలు, వక్తృత్వ పోటీలు) విజేతలకు బహుమతుల ప్రధానం కార్యక్రమం కూడా ఉంటుంది.

## శ్రీరెడ్డెమ్మ ఆలయం వేలంపాట

**విశాలాంధ్ర-గుర్రంకొండ:** చెర్లోపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రెడ్డెమ్మ తల్లి దేవస్థానమునకు సంబంధించి టోల్గేట్, కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకొనుట, టీ, టిఫిన్ హోటల్ పెట్టుకొనుట,శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించిన వస్త్రాల సేకరించుకొనుట , కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్స్ అమ్ముకోనుట,ల్యామినేషన్ ఫొటోలు బొమ్మలు అమ్ముకునే హక్కులకు బహిరంగ వేలం పాట దేవదాయశాఖ తనిఖీ అధికారి శ్రీ రవి కిరణ్ కుమార్ రెడ్డి గారి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ వేలం పాటల వలన రూ 8,82, 200 లు ఆదాయము సమకూరినది .ఈ మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు జమ చేయబడునని ఆలయ ఈఓ శ్రీమతి మంజుల తెలియజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల** : కమీషనరేట్ ఆఫ్ కాలేజ్ యేట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన అకడమిక్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. అకడమిక్ ఆడిట్ అడ్వైజర్లుగా డాక్టర్ గురివి రెడ్డి, డాక్టర్ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డుల తనిఖి నిర్వహించారు. కళాశాలలోని అన్ని విభాగాలను ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రావుతో కలిసి అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్** : నగరంలోని క్రిస్టియన్ లైన్‌లో ఉన్న శ్రీ అక్షయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్త్రీల ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీనియర్ ప్రసూతి, గైనిక్ వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్ ఎ. సాగర కుమారి ఈ శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా పరీక్షించి సలహాలు సూచనలు అందిస్తారన్నారు. గర్భవతులకు, స్త్రీ సంబంధిత వ్యాధులకు ఉచితంగా స్కానింగ్, రక్త పరీక్షలు చేసి మందులను అందిస్తామన్నారు. సంతాన లేమితో బాధపడేవారు కూడా ఈ శిబిరానికి రావచ్చన్నారు. శిబిరానికి రాదలచిన వారు సెల్ నెంబర్ 6281375397 కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు.

### ఎల్లమ్మ అమ్మవారి ప్రతిష్ట మహోత్సవంలో సాయినాథ్ శర్మ

**విశాలాంధ్ర - కమలాపురం** : నగరంలోని సొసైటీ కాలనీలో ఎల్లమ్మ దేవత నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కార్యక్రమాన్ని శనివారంఆలయ సేవకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా సేవకుడు సాయినాథ్ శర్మ హాజరయ్యారు. ఆలయ నిర్వహకులు రాజోలు వీరనారాయణరెడ్డి నిఖిల్ రెడ్డి ఆహ్వానం మేరకు సాయినాథ్ శర్మ ఎల్లమ్మ దేవత ప్రతిష్టా ఉత్సవములో ఆలయానికి విచ్చేసిన సాయినాథ శర్మకు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో పూర్ణకుంభ ఘనంగా స్వాగతం పలికారు. ఎల్లమ్మ దేవత ఆలయాన్ని దినాభివృద్ధి చెందే కృషి చేయాలన్నారు. సాయినాథ్ శర్మ వెంట భారీ స్థాయిలో ఆయన అనుచరులు ఎల్లమ్మ దేవత పూజా సేవలో పాల్గొన్నారు.

## టీడీపి నేతల పరామర్శ

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్** : టీడీపీ నేతలు బీటెక్ రవి, ప్రవీణ్ కుమార్ రెడ్డి ల అక్రమ అరెస్టులను తీవ్రం గా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ నేతలు బీద రవిచంద్ర, ఇతర నేతలు తెలిపారు. వివిధ కేసులపై అరెస్టు అయి కడప కేంద్ర కారాగారంలో ఉంటున్న బీటెక్. రవి, ప్రవీణ్‌కుమార్ రెడ్డిలను టీడీపీ నేతల బృందం పరామర్శించారు. అనంతరం కారాగారం బయట వారు మీడియాతో మాట్లాడారు. అధికార పార్టీ నేతలు ప్రజా క్షేత్రంగా టీడీపీని ఎదుర్కొనలేక తప్పుడు కేసులతో తమ పార్టీ నేతలను జైలులో నిర్బంధించారన్నారు. ప్రజా ఆదరణ కోల్పోయిన వైసీపీ నేతలు తమ అదికార బలాన్ని ఉపయోగించి తప్పుడు కేసులతో వేధించడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. త్వరలోనే తమ పార్టీ నేతలు తప్పుడు కేసులను ఛేధించుకుని మచ్చలేని నాయకులుగా ప్రజల మధ్యకు వస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## డిఎవి భారతి విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర - కమలాపురం** : మండల పరిధిలోని నల్లింగాయపల్లె గ్రామ సమీపంలో డిఎవి భారతి విద్యా మందిర్ యందు శనివారం ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఘనంగా ఆరెంజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిశ్రమ సీఎమ్ఓ సాయిరమేష్ ఆయన సతీమణి సుబ్బలక్ష్మి చీఫ్ మేనేజర్ వేణు గోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. అంతకు ముందే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీ యాజమాన్య ప్రముఖులు సాయి రమేష్ సుబ్బలక్ష్మి అందజేశారు. రాష్ట్రస్థాయి,జోనల్ స్థాయిలలో పతకాలు సాధించిన విద్యార్థులను, డీఏవి సౌత్‌జోన్ ప్రాంతీయ అధికారి శేషాద్రి అధ్యాపక బృందం అభినందించారు

## ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటాం: కాంగ్రెస్

విశాలాంధ్ర- పులివెందుల: ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల అధ్యక్షులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పులివెందుల పట్టణ పరిధిలోని ఆయన స్వగృహంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేద్దాం అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, రాయలసీమ కార్యదర్శి జంగా గౌతం, డిసిసి ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్ నజీర్ అహమ్మద్ నాయకుల అండదండలతో పాటు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన కార్యకర్తలకు విశదీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోగుల రమేష్, ఆకుల వెంగల్ రెడ్డి, నిఖిల్, రాజు, బాబు, బెల్దారి రమేష్ నాయక్, నాని పాల్గొన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు

విశాలాంధ్ర-కాశినాయన : 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలె అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత అనే అంశంపై మాట్లాడారు. గ్రంథాలయ అధికారి ఆఫ్రిది న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. రాష్ట్రపతిఅవార్డుగ్రహీతదాదాపీర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలన్నారు. పుస్తక పఠనంతోనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి మహేష్ కుమార్, వాకా చంద్ర శేఖర్, సురేష్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరుసుకు యల్లటూరు శ్రీనివాసరాజుకు ఆహ్వానం

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా నందలూరులో ఈనెల 22, 23 తేదీలలో జరగబోవు ఉరుసు కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజుని శనివారం రాజంపేటలోని యల్లటూరు శ్రీనివాసరాజు జనసేన పార్టీ కార్యాలయంలో నందలూరు ముస్లిం మత పెద్దలు హైదర్ హుస్సేన్, మొదిన్ భాష, ఉపసర్పంచి ఇఖు, జల్లీకర్లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ సూఫి సంతుడి లేదా ఔలియా వారి వర్ధంతి సందర్భంగా జరుపుకునే ఉత్సవం ఉరుసు అని అన్నారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఈ ఉరుసు మహోత్సవాలను జరపడం జరుగుతుందన్నారు. ఉర్సు ఉత్సవాలలో కుల మతాలకు అతీతంగా వేలాదిమంది తరలివచ్చి దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సింగంశెట్టి నరేంద్ర, యల్లటూరు శివరామరాజు, పత్తి నారాయణ, అఫ్రోజ్ , నాసర్ ఖాన్, మౌలా చలపతి బిజెపి నాయకులు షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

## వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన సాయివికాస్ రెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని చిట్వేల్ మండలం దేవమాచుపల్లి గ్రామపంచాయతీ లోని దొగ్గలపాడు గ్రామానికి చెందిన చౌడవరం చిన్నయానాదిరెడ్డి కి వెన్నుపూస దెబ్బతిని వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సమయంలో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ముందు వచ్చి రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్ రెడ్డి శనివారం బాధితునికి 50 వేలరూపాయలు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, వెంకటరెడ్డి,ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, చెవ్వు వెంకటరెడ్డి, ముమ్మిడి సుబ్రమణ్యంరెడ్డి,కొనిసెట్టి సుబ్బరాయుడు, మల్లిఖార్జున, దినేష్,సాయి, గణేష్, సుధీర్,ముక్కావారిపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ అరవ శ్రీధర్, మహేశ్వర్ రెడ్డి, వినయ్, బీము,సాలవ రమణరాజు,సుబ్బరాజు, పృధ్వీ,శీను తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు లో స్టే కేసు నడుస్తున్నా బేఖాతార్

## చేనేత కార్మికుల కమ్యూనిటీ హాలు స్థలంలో అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర-పీలేరు: చట్టాలను తుంగలో తొక్కుతు స్వయానా హైకోర్టులో కేసు నడుస్తున్న, మరో పక్క ఎంపీ లెటర్ ద్వారా వివార్స్ కు కేటాయించామని తెలిపిన కూడ ఓ వ్యక్తి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నదని తొగట వీర క్షేత్రియ సేవ సంఘం రాష్ట్ర అధికాం ప్రతినిధి పోలిశెట్టిసురేంద్ర. మడకశ్రీనివాసులు రాధాకృష్ణ, శ్రీరాములు,చంద్ర నాగరాజులు ప్రెస్ ది మీట్ లో ఆరోపించారు. ఈ సందర్భంగా తొగట వీర క్షేత్రియ సేవ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పోలిశెట్టి సురేంద్ర మాటలాడుతు పీలేరు మండలం యర్రగుంటపల్లి పంచాయతీ సర్వేనంబర్ 784/4 లో గతంలో మండల రెవన్యు ప్రకారం 13 పట్టాలు వున్నాయని తెలిపారు.అయితే జిల్లా కలెక్టర్ నాటి ఉమ్మడి చిత్తూరు జె సీ గా వున్నప్పుడు,మరియు ఎంపీ కూడతమ లెటరు ద్వారా వీవార్స్ ( చేనేత కార్మికులకు) కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు కేటాయించామని తెలిపారని అన్నారు.నాటి పీలేరు తహసీల్దార్ ద్వారా హై కోర్టు కు కూడా 40 సెంట్ల కేటాయించాలని తెలిపి వున్నారని తెలిపారు.అయిన కొంతమంది నాయకులు ఎటువంటి ఆధారం లేక పోయినా ఒక వ్యక్తి ఇండ్లను నిర్మిస్తున్నాడని వా పోయారు.గత 3 నెలలు ముందు నిలిపి వేసిన పనిని మళ్ళీ తిరిగి ప్రారంభించి నిర్మాణాలు చేపట్టుతున్నారని పేర్కొన్నారు. ఈవిషయమై స్థానిక రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన వారు ఎలాంటి సమాధానం చెప్పడం లేదని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆన్లైన్ లో కూడ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్ లో స్టే కేసు నడుస్తున్నాకూడ నిర్మాణాలు చేపట్టడం దారుణమని తెలిపారు. హైకోర్టులో కేసు, ఎంపీ స్వయంగా లెటర్, రెవిన్యూ అధికారులు చెప్పిన అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నాయని, ఈ విషయంగా జిల్లా కలెక్టర్ తగు న్యాయం చేయాలని తొగట వీర క్షేత్రియ సేవ సంఘం నాయకులు,బాధితులు తెలుపుతున్నారు.

## జగన్ రాజు కు అభినందనలు తెలిపిన టీడీపీ గల్ఫ్ ఎన్నారైలు

విశాలాంధ్ర-సంబేపల్లె : రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుకు గల్ఫ్ ఎన్నారైలు అభినందనలు తెలియజేశారు. శనివారం జూమ్ యాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో జగన్ రాజు గల్ఫ్ ఎన్నారైలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జగన్ రాజుకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన పలు ఎన్నైరై లు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. మీరు పార్టీలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎన్ఆర్ఐలు కోరడం జరిగింది. అనంతరం జగన్ రాజు మాట్లా డుతూ పార్టీ విజయానికి మీ సహకారం ఎంతో అవసరమని వారితో అన్నారు. పార్టీ శ్రేణులు అందరూ టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా చంద్రబాబు ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తిడ్పటును లివ్వాలని వారితో అన్నారు. ఈ జూమ్ యాప్ కార్యక్రమంలో గల్ఫ్ కౌన్సిల్ మెంబెర్ వెంకట్ కోడూరి మరియు ఖతార్ ఎన్నారై టిడిపి సెల్ అధ్యక్షులు గొట్టిపాటి రమణ ఎన్ఆర్ఐ టిడిపి సెల్ కువైట్ ఉపాధ్యక్షులు షేక్ బాషా మరియు షేక్ రహమతుల్లా ఎన్నారై టీడీపీ సెల్ కువైట్ ట్రెజరర్ ఎనుగొండ నరసింహానాయుడు ఎన్నారై టిడిపి సెల్ కువైట్ జనరల్ సెక్రెటరీ మల్లి మరోతూ ప్రవాసాంధ్ర టిడిపి కువైట్ సీనియర్ నాయకులు ములకల సుబ్బరాయుడు మరియు మాలేపాటి సురేష్ ఎన్నారై టిడిపి సెల్ కువైట్ అహ్మదీ మరియు హవాలి గవర్నరేట్ కో ఆర్డినేటర్స్ ఈదుపుగంటి దుర్గాప్రసాద్ మరియు ఓలేటి రెడ్డయ్య ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు చుండు బాల రెడ్డయ్య నాయుడు గుదే శంకర్ నాయుడు ఎన్నారై టీడీపీ సెల్ కువైట్ కైతాన్ సిటీ కౌన్సిల్ సభ్యులు మైనార్టీ నాయకులు షేక్ యం డి హర్షద్ ఎన్నారై టీడీపీ సెల్ కువైట్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ చాన్ బాషా టిడిపి వీరాభిమాని వెంకట్ బుజ్జి చమ్మర్తి వెంకట్రామరాజు చమర్తి హరి ప్రసాద్ రాజు గడిగోట ఆంజనేయులు సుండుపల్లె షేక్ అక్బర్ కిరణ్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## గుంతలాంధ్రప్రదేశ్ కు దారేది

విశాలాంధ్ర-పీలేరు: -:పీలేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇతరరాష్ట్రాల వారు పెట్టినపేరు గుంతల ఆంధ్రప్రదేశ్ కానీ కళ్ళకు గంతలు కట్టుకున్న వైసీపీ పాలకులకు రోడ్లపై గుంతలు కనిపించడంలేదా అంటూ,గుంతలాంధ్రప్రదేశ్ కు దారేది అంటూ? తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియో జకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, జనసేన ఇంఛార్జ్ దినేష్ తమ కార్యకర్తలతో కలిసి కళ్ళు మూసుకు పోయిన వైసీపీ ప్రభుత్వానికి కళ్ల తెరపించాలనిఅన్నారు.పీలేరు పట్టణం తిరుపతి రోడ్డుమార్గం నడిబొడ్డున వ్యవసాయసొసైటీ కార్యాలయంలో ఎదురుగా రోడ్లో గుంతలను చూపిస్తూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల దుస్థితి దయనీయంగా మారిందని ఏ రోడ్డుచూసినా ఏ మున్నది గర్వకారణం, విపక్షాలు ఎన్ని నిరసనలు, దీక్షలు చేపట్టినా వైసీపీ ప్రభుత్వ తీరులో చలనం రాక పోవడం, గుంతలకు తట్టెడు మన్ను వెయ్యక పోవడం దారుణమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ వాహనాలపై మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి - డిప్యూటీ తాసిల్దార్ కు బీజేవైఎం వినతి

విశాలాంధ్ర- వేంపల్లె: రేషన్ పంపిణీ చేసే అన్ని రకాల వాహనాలపై ప్రధాని మోదీ ఫోటో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం వేంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో బీజేవైఎం నాయకులు డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో రేషన్ అందిస్తున్న ప్రతి వాహనాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సిన అవసరం ఉంది. కానీ ఏ ఒక్క వాహనంపై మోడీ ఫోటో ఏర్పాటు చేయకపోవడానికి వేంపల్లి మండలం భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. డిటికి వినతి పత్రం అందజేసిన వారిలో బిజెవైఎం నాయకులు సునీల్ కుమార్, పి సుప్పు, ప్రసాద్ రెడ్డి, మహేష్, చరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## మెయిన్ పాఠశాలలో గ్రంథాలయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని మెయిన్ పాఠశాల ఆవరణంలో శనివారం గ్రంథాలయాన్ని మండల విద్యాశాఖా ధికారి శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలోనే గ్రంథాలయం ఉండడం విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుంద న్నారు. వివిధ రకాల పుస్తకాలను అందుబాటులో ఉన్న నేపథ్యంలో విద్యార్థులు వాటిని పఠనం చేయడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి, ఉపాధ్యాయులు రమణారెడ్డి, సర్వేశ్వరి, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యా యులు రఘురామిరెడ్డి, బాలసుబ్బరాయుడు, ప్రభాకర్‌రెడ్డి, కరీముల్లా, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని హత్యరాల గ్రామంలో ఇటీవల రెండు రోజుల క్రితం కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా ఇల్లు కాలిపోయిన బాధితులను శనివారం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు బాధితులను పరామర్శించి, అండగా ఉంటానని భరోసానిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరుకుంటూ బాధితులకు తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వా హక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, హత్యరాల మాజీ దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వర్లు నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, రోహిత్ నాయుడు, శివప్రసాద్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, నాగేంద్ర తులసి, వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## దిశ చట్టం పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకుడు కే. హరి కృష్ణ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడమైనది. ఈ వారోత్సవాల సందర్భంగా నేడు స్థానిక జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల లో విద్యార్థినిలకు దిశ చట్టంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రత్నా దేవి మరియు టీచర్ బి.వీర శేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ 30 గంటల దీక్షను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు:** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసేలా ఉన్న కృష్ణాజలాల పునః పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులను పట్టించుకోని ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి అద్వర్యంలో విజయవాడలో ఈ నెల నవంబర్ 20, 21 తారీఖులలో జరిగే 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఎఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో మోడి సుబ్బరాయుడు, ఎన్.యానాది, నాగేశ్వరరావు, తేజకుమార్ తదితరులు గోడ పత్రాలను విడుదల చేశారు.

## వైభవంగా గోపనపల్లె వారి పెళ్లి వేడుక

### వధూవరులను ఆశీర్వదించిన వీరశివ

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** స్థానిక పురపాలికకు చెందిన గోపనపల్లె రవీంద్ర బాబు, అల్లూరమ్మ దంపతుల కుమార్తె కల్పన వివాహ వేడుక ఇక్కడి ఓ ఫంక్షన్ హాలులో అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కమలాపురం మాజీ ఎమ్మెల్యే గండ్లూరు వీరశివారెడ్డి, డీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి వధూవరులైన కల్పన, వెంకటేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. రవీంద్రబాబు చాలా ఏళ్లుగా వీరశివారెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా ఈ ప్రాంత వాసులందరికీ సుపరిచితుడే. ఈ నేపథ్యంలో వివాహ వేడుకకు వీరశివతో పాటు ఆయన తనయుడు అనిల్, రాజకీయ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు హాజరుకావడం విశేషం. ఆహుతులకు రవీంద్రబాబు రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేశారు.

## చింతకాయపల్లిలో భవిష్యత్తు గ్యారెంటీ

**విశాలాంధ్ర-నందలూరు ::** మండలంలోని చింతకాయలపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రాజంపేట టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల రూపంలో ప్రజలకు డబ్బులు ఇచ్చి మద్యం మరియు ఇసుక రూపంలో అదే డబ్బును ప్రభుత్వం ప్రజల నుండి వెనుక తీస్తుందని తెలిపారు. పది సంవత్సరాలు రాజంపేటకు ఎమ్మెల్యేగా పరిపాలన చేసి సొంత మండలం అయినటువంటి నందలూరు నుండి చింతకాయల పల్లి, టంగుటూరు, కుంపినిపురం, పొత్తపి, కోనపురం వరకు కనీసం రోడ్డు కూడా వేయలేని పరిస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు టిడిపి కార్యకర్తలు యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నరసప్ప నాయుడు భౌతిక కాయానికి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-రాయచోట టౌన్:**రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామం మూల గురికాని వాండ్లపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త కశినేని నరసప్ప నాయుడు గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. శనివారం జరిగిన నరసప్ప నాయుడు అంత్యక్రియలలో రాయచోటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని అయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబసభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో నరసప్ప నాయుడు చురుగ్గా వ్యవహరించేవాడని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు.

## వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రమంతా గుంతలమయం: చమర్తి

**విశాలాంధ్ర -రాజంపేట:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లన్నీ గుంతల మయంగా ఉండడంవల్ల ప్రజలు నరకయాతన అనుభవించడం జరుగుతుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సారధ్యంలో గుంతలమయమైన ఆంధ్రప్రదేశ్ కు దారేది అనే కార్యక్రమం ద్వారా రాజంపేట మండలం తాళ్లపాక తోపాటు పట్టణంలోని కడప తిరుపతి జాతీయ రహదారిపై వినూత్నంగా టిడిపి జనసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మీడియాతో మాట్లాడుతూ జగన్ పరిపాలనలో రాష్ట్రమంతా రోడ్లు గుంతలమయ మైందన్నారు. అంతేకాకుండా అధ్వానమైనటువంటి గుంతలతో కూడిన రోడ్లపై ప్రయాణం కూడా నరకంగా మారిందని తెలియజేస్తూ అదేవిధంగా మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రజలను తిరిగి మభ్యపెట్టడానికి వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేస్తున్నారని, దీనిని విన్న రాష్ట్ర ప్రజలు నిజంగానే జగన్ ప్రభుత్వం అవసరమా అని ప్రశ్నించుకుంటూ నవ్వుకుంటున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించి అప్పులు పాలు చేయడమే కాకుండా పేదల నడ్డి విరిచేలా కరెంటు చార్జీలు, బస్సు చార్జీలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు పెంచినందుకు ఈరాష్ట్రానికి జగన్ అవసరమా అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా అధ్యక్షురాలు కుసుమ కుమారి, మండల అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,శవన వారి పల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సీనియర్ నాయకులు జి.వి సుబ్బారాజు, యువ నాయకులు సూర్యనారాయణ రాజు, నాగేంద్ర, వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం,తాళ్లపాక సీనియర్ నాయకులు అంజన్ రాజు,రాజశేఖర్ రాజు,రామ గోవిందు రాజు, ఉమామహేశ్వర రాజు, రామ్మోహన్ రాజు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై దాడులను వెంటనే ఆపాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బి.రామయ్య

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలువరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య డిమాండ్ చేశారు. పాలస్తీన ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాంతిర్యాలీని స్థానిక వన్‌టౌన్ సర్కిల్ నుండి గాంధీరోడ్డు, టీబీరోడ్డు, రాజీవ్‌సర్కిల్, పుట్టపర్తి సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సంధర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచాన్ని తీవ్రమైన ఆందోళనకు యుద్ధాలు గురిచేస్తున్నాయన్నారు. రష్యా, ఉక్రేయిన్ యుద్ధం అనంతరం ప్రస్తుత పాలస్తీన భూభాగానికి చెందిన యుద్ధం పాలస్తీన ఇజ్రాయిల్ యుద్ధం ప్రజలకు తీవ్ర ఆందోళనకు గురిచేయడం, భయాందోళనలో ప్రజలు జీవిస్తున్నారన్నారు. ఈ శాంతిర్యాలీలో జమాతే ఇస్లాం హింద్ జిల్లా కార్యదర్శి ఎన్ఎస్ మొహీద్దీన్, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టీస్ జిల్లా అధ్యక్షులు సలీం, విరసం వరలక్ష్మి, మైనార్టీ మహిళా విభాగం నాయకురాల్లు ఆయేషా, హసీన, అంజుమన్ నాయకులు ఫరీదా, అడ్వకేట్ దాదాహయాత్, రచయిత ఎస్పీ మహమూద్, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సందీప్, విక్రమ్, చైతన్య, మహిళా సంఘం నాయకురాలు పద్మ, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, ఆటో యూనియన్ నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**విద్యార్థి దశ నుంచే పరిశోధనలను ప్రోత్సహించినట్లయితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కడప పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు మార్తాల వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాయచోటి డైట్ నందు ఏపీ శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి సైన్స్ ప్రాజెక్టులతో కూడిన విజ్ఞానమేల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సైన్సును మానవాభివృద్ధికి ఉపయోగపడేటట్లు చేయడం బాలల సైన్స్ కాంగ్రెస్ యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. కాబట్టి ఉపాధ్యాయులంతా విద్యార్థులను అన్ని సైన్స్ కార్యక్రమంలో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో అన్ని సైన్స్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు.” ఆరోగ్యము, సమాజ శ్రేయస్సు కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం' అనే ఇతివృత్తం ఆధారంగా బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించబ డింద న్నారు. జిల్లావ్యాప్తంగా 112 మంది బాల శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ప్రాజెక్టులను సమర్పించగా, ఏడు ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది.

### గంగాధర్ భౌతకకాయానికి

## నివాళులు అర్పించిన సుగవాసి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రాయచోటి పట్టణం మాసాపేట వేంపల్లి రింగురోడ్డు ఇందిరమ్మ కాలిని కి చెందిన గంగాధర్ గారు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆశ్రమ అభివృద్ధికి తోడ్పాటు

**విశాలాంధ్ర-నందలూరు ::** మండలంలోని ఆడపూరు గ్రామం నందు వెలసిన శ్రీ సత్సంగ సేవా ఆశ్రమం నందు శనివారం నందలూరు-2 ఎంపిటిసి సోమిశెట్టి సునీత, ప్రభాకర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమం నందు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరంగా వుందని, ఆశ్రమ అభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని తెలిపారు. అనంతరం ఆశ్రమానికి విచ్చేసిన భక్తులకు భోజనాన్ని వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యనిర్వాహకులు చొక్కరాజు రవీంద్ర రాజు, పెంచలయ్య, విజయమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణం చేపట్టాలి

**విశాలాంధ్ర-కొండాపురం:** ఓబన్నపేట పునరావాస కాలనీలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు రహదారి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో ఎంపీడీఓ నాగప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి హాస్పిటల్‌కు వెల్లే రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇదే విశయంపైన చాలా సార్లు అధికారులను సంప్రదించిన ఎలాంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి సీసీ రోడ్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి బహదూర్, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, భవణనిర్మాణసంఘం మండల అధ్యక్షులు రామాంజినేయులు, ప్రధానకార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

### ఆటో నగర్ ఏర్పాటుకు

## స్థల సేకరణకు కృషి: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**ఆటో నగర్ ఏర్పాటుకు స్థల సేకరణకు కృషిచేస్తానని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం పట్టణం లోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో పట్టణంలోని మెకానిక్ లు మూకుమ్మడిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా ఆటో నగర్ కు పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇప్పించాలని ఎమ్మెల్యేని వారు కోరారు. ఇందుకు స్పందించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రెవెన్యూ అధికారులుతో మాట్లాడి హైవే లో అనుకూలమైన స్థలాన్ని ఆటో నగర్ కు కేటాయించేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఆర్టీపీపీలో డాక్టర్ ఎంవిఆర్ తనయులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) చీఫ్ ఇంజనీర్ నాగరాజును శనివారం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి రమణారెడ్డి తనయులు మురళీధర్‌రెడ్డి, రాజారాంరెడ్డి కలిశారు. ఇటీవల ఈ పరిశ్రమకు తమ తండ్రి పేరును నామకరణం చేసిన నేపథ్యంలో వారు ఇక్కడికి చేరుకొని మర్యాద పూర్వకంగా సీఈని కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలమల్ల గ్రామ మాజీ సర్పంచ్ ఇల్లూరు పద్మనాభరెడ్డి, కార్మికనేత పొన్నా శివయ్యతో పాటు గుగ్గిళ్ల మహేశ్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నరేంద్రరెడ్డి, ఈఈ నాగభూషణ్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీఎస్ గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర -రాజంపేట: బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో పవర్ కన్వర్టర్స్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎల్. అశోక్ కుమార్, ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈఈఈ, పీ.ఎస్.జీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, కోయంబత్తూరు వారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంట్రడక్షన్ టు ఎలక్ట్రిక్ వెహికల్స్, ఆర్కిటెక్చర్, హిస్టరీ, టైప్స్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్, కన్వర్టర్స్, డిజైన్, సేఫ్టీ, చార్జింగ్ మెథడాలజీస్, మోటార్స్, సిమ్యులేషన్ సాఫ్ట్ వేర్స్ అనే అంశాలపై ఈఈఈ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. వాతావరణ కాలుష్యం అధికమవుతున్న తరుణంలో ఎలక్ట్రికల్ వెహికల్స్ యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా ఆర్ట్ ఆఫ్ రైటింగ్ ఏ రీసెర్చ్ ప్రొపోజల్స్ అనే అంశంపై కళాశాల అధ్యాపకులకు, ఫండింగ్ ప్రాజెక్టు పొందుటకు సూచనలు, సలహాలు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ఎల్ బయ్యారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి కోర్టు సమీపంలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు . ఈ సందర్భంగా వాహనదారులకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్ప ఉన్నారు ట్రాఫిక్ నియంత్రణలు పాటించాలని ఆటో డ్రైవర్లు అధిక లోడు వేసుకొని సెల్ ఫోన్ తో మాట్లాడుతూ ఆటో నడుపుతూ ఉంటారని ఇలా చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడకూడదు అన్నారు. అధికలోడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిరియాల జ్యోతిపై వైసీపీ నాయకులు దాడి అమానుషం

### వైసిపి నాయకులపై తక్షణమే పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్

(కేడీపీ పోటో 39)

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ చేస్తున్న తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మిరియాల జ్యోతిపై వైసీపీ నాయకులు దుర్భాషలాడి దాడి చేయడం అమానుషమన్నారు. మిరియాల జ్యోతిని పోలీస్ స్టేషన్ తరలించగా స్టేషన్ వద్ద పరామర్శించిన అయన విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. టిడిపి మహిళ నాయకురాలి పై దాడి చేసిన వైసిపి నాయకులపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు ఓటమి భయంతోనే ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని, భవిష్యత్తులో ఇలాంటి తరహా ఘటనలు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైసీపీ నాయకులను జగన్ మోహన్ రాజు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆర్టీపీపీ రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆర్టీపీపీ నుండి రామేశ్వరం మీదుగా ప్రొద్దుటూరుకు పోయే రోడ్డు మరమ్మత్తులు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శనివారం రోడ్డును సీపీఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ ఆర్టీపీపీ నుండి రామేశ్వరం మీదుగా ప్రొద్దుటూరుకు నిత్యం వేలాది టన్నుల ఫ్లైయాష్ తీసుకొని భారీ వాహనాలు పోతున్నాయని, అలాగే ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఈ రోడ్డు మార్గాన రోజు వందల మంది ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఈ రోడ్డును చూస్తే నడులను తలపించే విధంగా ఉన్నాయని, ఈ రోడ్ల మార్గాల నడవాలంటే పురిటి నొప్పులతో బాధపడే అక్కా చెల్లెమ్మలు ఇక్కడే ప్రసవించే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటుందే తప్ప అభివృద్ధి ఎక్కడా కానరాలేదని అన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు ఈ రోడ్డువైపు కన్నెత్తి కూడ చూడటం లేదని, ఇక్కడే ఇంత పెద్ద ప్రాజెక్టు ఉన్న ఆర్టీపీపీ యాజమాన్యం వారు సామాజిక బాధ్యతగా తీసుకొని రోడ్డు మరమ్మత్తులు చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. ఈ మరమ్మత్తులు తక్షణమే చేయాలని లేని ఎడల ముట్టడి కార్యక్రమం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జమ్మలమడుగు ఇంచార్జ్ ఎంవీ వెంకటసుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అంతర్రాష్ట్రియా పురుషుల దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నేడు అంతర్రాష్ట్రియ పురుషుల దినోత్సవం ఆదివారం నగరంలోని అల్‌షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో నిర్వహించనున్నట్లు ప్రముఖ సామాజికవేత్త షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సామాజిక సేవ చేసే ప్రముఖులు పాల్గొనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్నప్రతిభావంతులకు సేవ చేయడమే ధ్యేయంగా 2000 సంవత్సరం నుంచి పని చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా సమాజానికి సేవ చేసిన వారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల కంటే ఎక్కువగా కష్టపడుతూ విభిన్న ప్రతిభావంతులను సాధారణ పిల్లలుగా తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి షేక్ పర్వీన్ నాజ్ తనను వివాహం చేసుకుందని తెలిపారు. కడప కోర్టులో న్యాయవాది ఉన్నారని చెప్పారు. ఈ ఏడాది జూన్లో ఒక మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగం వచ్చేలా చేశామన్నారు. అల్-షిఫా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనేక విన్నపాలు, పోరాటాల తరువాత 2016లో మానసిక విభిన్న పతిభావంతులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సాధించామని పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ చెప్పినట్లు మానసిక విభిన్న ప్రతిభావంతుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. 23 సంవత్సరాలుగా వీరికి సేవచేస్తూ ఉన్నానని తెలిపారు. పురుషులు కూడా సేవా చేస్తున్నారనే విషయం ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. పురుషుల సేవలు కూడా ప్రభుత్వం గుర్తించి ప్రతి సంవత్సరం మహిళలకు మహిళ దినోత్సవం జరిపినట్లు రాబోయే రోజులలో పురుషులకు కూడా పురుషుల దినోత్సవం చేయాలని ఆయన కోరారు భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ప్రభుత్వం పురుషుల దినోత్సవం జరపాలని ఆయన కోరారు.

## అభివృద్ధి, సంక్షేమం జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లులాంటివి

### ఒంటిమిట్ట మండల వైసీపీ యువ నాయకులు సిగె రమణరెడ్డి (ఎన్ఆర్ఐ)

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల సంక్షేమం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్దే ముఖ్యంగా చేస్తున్నాడని జగన్‌మోహన్‌రెడ్డికి అవి రెండు కళ్లు లాంటివని ఒంటిమిట్ట మండల వైసిపి యువ నాయకులు సిగె రమణారెడ్డి (ఎన్ఆర్ఐ) తెలిపారు. ఆయన శనివారం చరవాణిలో విశాలాంధ్రతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు సృష్టించి వారి కుటుంబానికి నేరుగా అందే విధంగా అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు చెప్పుకుంటూ పోతే అమ్మఒడితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించాడని తల్లి అమ్మఒడి పడటంతో నిరుపేదలు కూడా విద్యార్థులను చదివించుకొని ఆర్థికంగా బాగుపడ్డారన్నారు. రైతుల కోసం రైతుల పాలిట పెన్నిధిగా ముఖ్యమంత్రి రైతు భరోసా వేసి రైతుల అభివృద్ధికి కృషి చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చేనేత కార్మికులకు నేతన్న హస్తంతో సంవత్సరానికి 24 వేలు వేసి చేనేత కార్మికులను ఆదుకున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీలు, కాపులు, మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీ మహిళల్లో 45 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు సంవత్సరానికి రూ. 15వేలు వేసి మహిళలను ఆదుకున్న ఘనత మన జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వాలంటీర్ వ్యవస్థను సృష్టించి వారిళ్లకే సంక్షేమ పథకాలు ఇచ్చే విధంగా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సిగె రమణారెడ్డి అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒంటిమిట్ట మండల కేంద్రంలోని కోదండరామాలయాన్ని పెద్ద ఎత్తున నిధులు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఖర్చు చేయకుండా ఉండడంతో మిగిలిన డబ్బుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రామాలయం అభివృద్ధి చెందాలని మొత్తంగా నిధులు విడుదల చేసి శ్రీకారం చుట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఒంటిమిట్ట ప్రాంతంలో పెద్ద ఎత్తున ఎంప్లాయ్‌మెంట్ దొరికిందని చాలా మంది చిరు బండ్ల పై వ్యాపారాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని మా ఒంటిమిట్ట మండల ప్రాంత అదృష్టమని దాదాపు వంద కుటుంబాలు ప్రత్యక్షంగా 200 కుటుంబాలు పరోక్షంగా జీవనోపాది పొందుతున్నారన్నారు. తిరిగి 2024 జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

## గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది

విశాలాంధ్ర-సిద్దవటం : జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో భాగంగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో ఇసుకపల్లిలోని మరియు వీరబల్లి టౌన్ నందు గల రోడ్ల దుస్థితికి నిరసన తెలుపుతూ గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అంటూ డిజిటల్ క్యాంపైన్ కార్యక్రమం చేపట్టారు. రోడ్లపై ఉన్న గుంతల వద్ద నిరసన తెలుపుతూ నాలుగు సంవత్సరాలు దాటిన అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. డిజిటల్ క్యాంపియన్ సందర్భంగా మరమ్మత్తులకు గురైన ఆయా చిత్రాలను పార్టీ కార్యలయాలకు సోషల్ మీడియాలో పంపించారు. అనంతరం అతికారి దినేష్ సిద్దవటం మండలంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల్లో ప్రయాణాలు చేయాలంటే రోడ్లు సక్రమంగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు సక్రమంగా లేక దుమ్ము ధూళిలోనే గుంతలుగా ఏర్పడిన రోడ్లపై భయపడుతూ ప్రయాణించాల్సి వస్తుందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తే సరిపోదన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రయాణ ప్రమాదాల భారిన పడకుండా, గుంతల మయంతో దుమ్ము దూళితో కూడిన విపరీతమైన కాలుష్యం లేకుండా గుంతలు లేకుండా సక్రమైన రహదారులు ఏర్పాటు చేయడము సీఎం బాధ్యతే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వీరబల్లి మండల ఇంచార్జ్ బానుగోపాల్ రాజు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్, జనసేన పార్టీ నాయకులు పండ్రా రంజిత్ కుమార్, కోలటం హరికృష్ణ, గురు, కొట్టే శ్రీహరి, గుగ్గిళ్ళ నాగార్జున, ముత్యాల చలపతి, అబ్బిగారిగోపాల్, మస్తాన్, మల్లికార్జున, మురళి, రత్నం, సాయి, రాము, అనిల్, చిన్నా, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ కల్యాణ మండపంతో మధ్యతరగతి వారికి మేలు

విశాలాంధ్ర-రాయచోటి: పేద, మధ్యతరగతి ప్రజల వివాహ, ఇతర శుభ కార్యక్రమాల సౌలభ్యం కోసమే టి టి డి కల్యాణ మండపం నిర్మాణం చేపట్టినట్లు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన రూ 3.50 కోట్ల నిధులుతో నిర్మాణం అవుతున్న టి టి డి కళ్యాణ మండపం పనులును మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ అవుల విష్ణువర్ధన్ రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. భవనాలు, కాంపౌండ్ వాల్, డ్రైనేజ్, భూమి చదును పనులును డిసెంబర్ చివరి లోగా పూర్తి చేయాలని సూచించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ టి టి డి కల్యాణ మండప నిర్మాణం 1.65 ఎకరాల స్థలంలో పనులు చేపట్టడం జరిగిందని, తొలుత రూ 2.25 కోట్ల నిధులు అయ్యాయని, జిల్లా కేంద్రం అయిన తరువాత ఏపి, ప్రహరీ గోడ నిర్మాణాలకు మరో రూ 1.25 కోట్ల నిధుల మంజూరయ్యాన్నారు.

## బీటెక్ రవి అందుబాటులో లేరనడం హాస్యాస్పదం: టిడిపి

**విశాలాంధ్ర-వేంపల్లె:** టిడిపి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అందుబాటులో లేరని పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ పేర్కొన్నారు. బీటెక్ రవి అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ వేంపల్లి నాలుగు రోడ్ల కూడలి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఆయన అనుచరులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బీటెక్ రవి పది నెలలుగా పులివెందులలోనే ఉంటూ టిడిపి ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారన్నారు అయితే ఈ ఏడాది జనవరి 25వ తేదీన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కడప విమానాశ్రయం చేరుకున్నారన్నారు. నారా లోకేష్ కు స్వాగతం పలికే నేపథ్యంలో బీటెక్ రవి విమానాశ్రయం చేరుకున్నారన్నారు. లోకేష్ ను కలిసేందుకు అనుమతి లేదంటూ పోలీసుల నిరాకరించడంతో అక్కడే బీటెక్ రవి బైటాయించి పోలీసుల వ్యవహారంపై నిరసన వ్యక్తం చేశారన్నారు. అప్పట్లో బీటెక్ రవిపై వల్లూరు పోలీస్ స్టేషన్ లో 324 సెక్షన్ కింద కేసు నమోదు చేశారన్నారు. కానీ పోలీసులు మాత్రం ఆ సెక్షన్ ను 333 సెక్షన్ కింద నాన్ బెయిలబుల్‌గా మార్చి కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కేసు నిమిత్తం 41 నోటీసులు ఇవ్వకుండా అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనం అన్నారు.రాబోవు ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన జగన్ ఈ విధంగా కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆయన వెల్లడించారు. జగన్ ఇలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## షటిల్ బ్యాడ్మింటన్‌లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-మదనపల్లె:** మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఏం. లయ మరియు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న బి ఆమోస్‌లు షటిల్ బ్యాడ్మింటన్ లో ప్రతిభ కనపరిచి జేఎన్టీయూ అనంతపూర్ ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్‌లో యూనివర్సిటీ టీంకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కర్నూలు రవీంద్రా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన మహిళా మరియు పురుషుల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలో లయ మరియు ఆమోస్ లు ప్రతిభ కనపరిచి ఎంపిక అయినట్లు ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థిలను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వ్యవసాయ సలహా మండలి సభ్యులు

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోనేటి పరశురాం ప్రత్యేకంగా కృతజ్ఞతలతో పాటు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్బంగా పరశురాం మాటలాడుతు వ్యవసాయ సలహా మండలి సభ్యులు నియమకం కావడం తోశనివారం వాల్మీకిపురంలోని ఎమ్మెల్యేచింతల రామచంద్రా రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు.తమపై నమ్మకంతో పదవి ఇచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ. మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి. మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్ రెడ్డి,ఏపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డికి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ జయరామ చంద్రయ్య(జయన్న)అక్కులయ్య,రమణయ్య,రమణనాయక్,రామాంజులురెడ్డి పాల్గొన్నారు.

## వాల్మీకిపురంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

**విశాలాంధ్ర- వాల్మీకిపురం:** వాల్మీకి పురం పట్టణంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వహించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైకాపా అధికారం చేపట్టిన నాటి నుండి ఎన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ఏ విధంగా అధికారం చాలా ఇస్తున్నారో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లి గట్ల వెంకటరమణ, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి, కోసూరిచంద్రమౌళి, మైనార్టీ నాయకులు షబ్బీర్, షఫీ, సయ్యద్ భాష, కోసూరి రమేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజారంజిక పరిపాలన జగన్ తోనే సాధ్యం

**విశాలాంధ్ర-గుర్రంకొండ:** మండలంలో రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ అభివృద్ధి సలహాదారులు నాగార్జున రెడ్డి మండలంలో అభివృద్ధి పథకాలపై సుడిగాలి పర్యటన నిర్వహించారు అనంతరం మండల అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే చైర్మన్ జయచంద్ర రెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల గుర్రంకొండ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ జడ్పిటిసి ముక్తియార్ సమీన్ ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీ కదిరుల్ల చెర్లోపల్లి పంచాయతీ కార్యదర్శి నందిని అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు:నల్లారి

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఆలస్యం ఆరు గ్యారంటీలు అమలు చేసి పేదలు, బడుగు బలహీనవర్గాలు, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగు నింపడమే తెలుగు దేశంపార్టీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ, భవిషత్తు గ్యారంటీ ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొని పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేస్తూ పీలేరు పట్టణ ప్రచారంలో దూకుడు పెంచారు.తల్లికి వందనం" పేరుతో కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు.దీపం పథకం"కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగామూడుగ్యాస్సిలండర్లుఅందిస్తామని,అదేవిధంగా"ఆడబిడ్డ నిధి"పథకం కింద18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వేల రూపాయలు అంది స్తున్నట్లు తెలిపారుయువగళంనిధి"పథకం కింద నిరుద్యోగులకు ప్రతినెల మూడువేలు ఇస్తూ"పూర్ టూ రిచ్" పథకంతో పేదలకు సంపన్నులు చేయడమే టీడీపీ లక్షమని అన్నారు.టీడీపీ-జనసేన కలిసి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన పథకాల ప్రచారం ఉమ్మడి పోరుతో ఇంటింటి బాట చంద్రబాబు మాట నినాదంతో ఉవ్వెత్తున ఎగసింది.జనసేన నాయకు లు దినేష్, రవి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న వైకాపాకు ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని,అభివృద్ధిలో ప్రపంచం లోనే గుర్తింపుపొందిన చంద్రబాబు చరిత్రను చరిపే యాలనుకొన్న వైసీపీకు చరమగీతం పాడాలను పిలుపునిచ్చారు ఈకార్యక్ర మంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్ మోహన్ రెడ్డి గెలిపిద్దాం: చింతల

**విశాలాంధ్ర-కలికిరి:** శనివారం అజయ్ ఫంక్షన్ హాల్ నందు వైసీపీ పార్టీ కార్యకర్తలతో సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతల రామచంద్రారెడ్డి హాజరైనారు కార్యక్రమంలో చింతల రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీని మళ్లీ మనం గెలిపించుకుందాం ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడాలని తెలిపారు, ఓటరు జాబితాలో చేర్పులు మార్పులు ఈనెల ఆఖరిలోపు చేసుకోవాలని కార్యకర్తలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మరియు ఏపీ వై నీడ్ జగన్ కార్యక్రమాలను అన్ని గ్రామాల్లో వైసిపి జెండాను ఆవిష్కరించాలని అన్ని కార్యక్రమాల్లో వైసీపీ పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని, ప్రతి గ్రామం నుంచి బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు.,, మాజీ మార్కెట్ ఫెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో 30 వేలు పైచిలుకు మెజారిటీతో చింతల రామచంద్రారెడ్డిని గెలిపించు కుందాంమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు సహదేవ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రమేష్ రెడ్డి, జడ్పిటిసి పద్మజ, ఎంపీపీ నూర్జహాన్, మండల నాయకులు సతీష్ రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, గుట్ట పాలెం సర్పంచ్ వెంకటరెడ్డి, కలికిరి వార్డ్ నెంబర్ వేంపల్లి ఖాదర భాష, విశ్వనాథ అజయ్ , ఎంపీటీసీ బోగేస్, మైనార్టీ యువ నాయకులు వేంపల్లి బావాజీ, ఫయాజ్, వైసిపి యూత్ లీడర్ సాయి శరణ్ రెడ్డి ,షామీర్ పాల్గొన్నారు.

## జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నది చారిత్రిక అవసరం

**విశాలాంధ్ర-పులివెందుల:** జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నది చారిత్రక అవసరమని కౌన్సిలర్ సి.కే లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని 22వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయడంలో ముఖ్యమంత్రి జగన్ సఫలీకృతుల య్యారన్నారు. జగన్ పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, మహిళలు ఇలా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడంతో జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో అద్భుత పరిపాలన అందించడంతోపాటు దేశంలోనే ఏ ముఖ్యమంత్రి కి లభించని ప్రశంసలు సీఎం జగన్ కు లభించాయన్నారు. కావున ముఖ్యమంత్రిగా జగన్ కు మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని లక్ష్మీ భార్గవి వెల్లడించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారుదులు పాల్గొన్నారు.

## రేషన్ వాహనాలకు ప్రధాని ఫోటో ఏర్పాటు చేయాలి

**విశాలాంధ్ర-మదనపల్లె:** బిజెపి అన్నమయ్య జిల్లా యువ మోర్చా కార్యదర్శి రాయల్ నారం శెట్టి గిరీష్ రాయల్ ఆధ్వర్యంలో రేషన్ వాహనాకు మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని మదనపల్లె ఎమ్మార్వో ఆఫీస్ నందు మెమొరాండం అందించారు. రాష్ట్రంలో రేషన్ అందిస్తున్న ప్రతి వాహనాల పైన నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సిన అవసరం ఉంది కానీ ఏ ఒక్క వాహనంపై భారత ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేయకపోవడం అనేది బాధాకరం అన్నారు.భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ నాయకత్వంలో ప్రతి రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటోలు భారతీయ జనతా పార్టీ ఇవ్వొచ్చా బీజయం ప్రతినిధులు ఏర్పాటు చేస్తారని తమకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్ ఆకుల కృష్ణమూర్తి గారు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బాలసుబ్రమణ్యం అసెంబ్లీ కన్వీనర్ భగవాన్ సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ కృష్ణయ్య వర్మ పూల నాగరాజు డాక్టర్ అజంతుల్లా ఖాన్ ప్రేమ్చంద్ మరియు యువ మోర్చానాయకులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు చదరంగం పోటీలు

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు చదరంగం మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా పెద్ద సంఖ్యలో పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులతో పాటు గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి పాల్గొన్నారు.

## బోరును మరమ్మతులు చేసిన సర్పంచ్

**విశాలాంధ్ర-పీలేరు:** -బోరును మరమ్మతులు చేసి నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ జీనత్ షఫీకి దుకాణదారులు హర్షం వెలిబుచ్చారు. మదనపల్లి రోడ్డు ఎస్విమహాలకు ఎదురుగా ఉన్న బోరు గత కొన్ని నెలలుగా మారమ్మతులకు నోచుకుంది. అక్కడ ఉన్న దుకాణదారులు, ప్రజలు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ తెలియజేసిన వెంటనే విషయం తెలుసుకున్న సర్పంచ్ షేక్ జీనత్ షఫీ బోరును పరిశీలించి వెంటనే స్పందించి బోరు మరమ్మతులు చేయించి అక్కడున్న దుకాణదారులకు ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు వెంటనే స్పందించి బోరు రిపేరు చేయించినందుకు అక్కడ ఉన్న దుకాణదారులు ప్రజలు సర్పంచ్ షేక్ జీనత్ షఫీకి కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## వ్యవసాయ పొలంలో ముఖాముఖి

**విశాలాంధ్ర-మదనపల్లి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వ్యవసాయ పొలంలో ముఖాముఖి కార్యక్రమాన్ని మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో సిటిఎం మండలంలో యువ రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువరైతు అనేక ఆర్థిక ఓడుదుడుకుల మధ్య కొట్టుమిట్టాలాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షాన ఉండి రైతుకు గిట్టుబాటు కలిగే విధంగా చర్యలు చేపడుతుందని గతంలో అనేక ప్రాజెక్టు నిర్మాణమే దీనికి నిదర్శనమని కొనియాడారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి చలపతి ఎస్ కే భాష పాలేటి రైతులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని సొసైటీ కాలనీలో యల్లమ్మ తల్లి ఆలయంలో శనివారం యల్లమ్మ తల్లి దేవతా విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పి రవిరెడ్డి. స్థానిక నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే రవి రెడ్డినిఆలయ అర్చకులు, ధర్మకర్త రాజోలి సరళానారాయణరెడ్డి.లుఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

### - చైర్ పర్సన్ ఉషారాణి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి కోరారు. పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిలాపురం ఉన్నత పాఠశాల యందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల బహుళ ప్రయోజనాలు లభిస్తాయన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వెళ్లే అలవాటును అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా గ్రంథాలయాలను అన్ని రకాల ప్రయోజనాలు కల్పించేలా తీర్చిదిద్దిందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం వల్ల విజ్ఞానం పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. అందరికీ ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయాల్లో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, తొండూరు లైబ్రేరియ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు. వారోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి లైబ్రేరియన్ కిరణ్ అభినందనలు తెలియజేశారు.

## స్వచ్ఛంద సంస్థసేవకుల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-పులివెందుల: సమాజ శ్రేయస్సుకోసం పాటుపడే స్వచ్ఛంద సంస్థ సేవకుల సేవలు ప్రశంసనీయమని ఉభయ తెలుగు రాష్ట్రాల నెహ్రూయువకేంద్రం డైరెక్టరు విజయారావు అన్నారు. కడప నగరంలో శనివారం ఏర్పాటు చేసిన నెహ్రూయువకేంద్ర, యూత్ హాస్టల్‌లో వాలంటీర్ల సమాజ సేవకుల సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా అమృత కళశాలను ఢిల్లీ తీసుకెళ్లిన కార్యక్రమం నోడల్ అధికారి రాజుకు ప్రశంసాపత్రం అందజేశారు. దేశ సమైక్యత కోసం చక్కని అవకాశం కల్పించిన నెహ్రూ యువకేంద్రం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజు అభినందనలు తెలిపారు.

## అంజన్న సన్నిధిలో కేరళ రాష్ట్ర విశ్రాంత డీజీపీ



విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలో వెలసిన గండిక్షేత్రంలో శనివారం కేరళ రాష్ట్ర విశ్రాంత డీజీపీ శంకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో సహ ఆయన వీరాంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన శంకర్‌రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరాంజనేయస్వామి ఆలయ చరిత్రను అర్చకులు వివరించారు. కార్యక్రమంలో ఈవో ముకుందరెడ్డి, చైర్మన్ రాఘవేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు :మైదుకూరు లోని వై.యస్.ఆర్.సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ సోమవారం మైదుకూరులో జరిగే సాధికార బస్సు యాత్ర ను జయప్రదం చేయాలని కోరిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఏ.పీ. ని 3 జోన్ లుగా విభజించి ఈ సాధికార బస్సు యాత్ర జరుగుతుందని తెలిపారు. 1 వ జోన్ గా శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, వెస్ట్ గోదావరి 2 రెండవ జోన్ గా కృష్ణ, గుంటూరు, ఈస్ట్ గోదావరి 3 వ జోన్ గా కడప, అనంతపూర్, కర్నూల్, చిత్తూర్ అని తెలిపిన ఎమ్మెల్యే సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మైదుకూరులో సాధికార బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రాష్ట్రంలోని బీసీ నాయకులు మైనారిటీ నాయకులందరూ పాల్గొంటారని అన్నారు.గత టిడిపి ప్రభుత్వానికి ప్రస్తుత వైసిపి ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు అర్థమయ్యేలా నేతలు వివరిస్తారన్న ఎమ్మెల్యే టిడిపి పాలనలో కనీసం ఒక్క మైనారిటీ ,ఎస్టీ నాయకుల కైనా చంద్రబాబు నాయుడు మంత్రి పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు.టిడిపి ప్రభుత్వంలో మైనారిటీ శాఖ మంత్రి పదవి కూడా మైనారిటీ నాయకుడికి ఇవ్వని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు.సోమవారం జరిగే సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గము నుండి భారీగా వైసిపి కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు,జడ్పీ చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి,మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘురాం రెడ్డి, మండల కన్వీనర్ బండి నాగేంద్రప్రసాద్ సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, రఘు రామయ్య పాల్గొన్నారు.

## రాజకీయ నేతలు అధికారుల నిర్లక్ష్యంతోనే డ్యామ్ తెగిపోయింది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర- రాజంపేట: అన్నమయ్య డాంకి పోవడానికి కారణం రాజకీయ నేతలు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుకుంట రమేష్ నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య అధికార మానవ తప్పిదం వల్ల అన్నమయ్య బిపింఛ డ్యాం తెగిపోయి శనివారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న పూర్తిస్థాయి పరిహారాలు అందలేదన్నారు. శనివారం రాజంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదం వల్ల ఆనాడు డ్యాం తెగిపోయి 33 మంది ప్రాణాల బలిగొని,రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, ఇప్పటివరకు ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయకుండా, నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకుండా, సర్వం కోల్పోయిన వారికి కనీసం నీడ కల్పించకుండానిమ్మకు నీరెత్తినట్లు, నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని వారన్నారు. పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని, వారు ఉండడానికి ఇల్లు కూడా కట్టించలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వ వైఖరి ఇంత ఘోరంగా ఉండడం ఏనాడు ఏ ప్రభుత్వంలో కూడా చూడలేదన్నారు. ఇది కేవలం మానవ తప్పిదం వల్లే జరిగిన మనుషులు, పశువులు ,భూములు నష్టపోయిన రైతులకు ఇంతవరకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు. పోవడం, ఇండ్లు కట్టించకపోవడం ట్రాన్స్ఫారాలు బోర్లు మరమ్మత్తులు చేయకపోవడం ఇలా అన్ని విషయాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వాటి అన్నిటిని వెంటనే పూర్తిస్థాయిలో వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. డ్యామ్ తెగిపోవడానికి కేవలం మానవ తప్పిదం వల్లే ఇది జరిగిందని ఇప్పటివరకు ఎవరిపైన అధికారిక చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే తెగిపోయిన అన్నమయ్య డ్యామ్ పింఛా డ్యాంలను వెంటనే పూర్తి చేయాలని ఉన్నారు.ఇప్పటికే వర్షాలు లేక ఆయకట్ట ప్రాంత ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాబోవు వేసవికాలంలో నీటి కొరతతో రాజంపేట మున్సిపల్ ప్రజలతో పాటు మండలాల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన వస్తుందని కావున అన్నమయ్య డ్యాం వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుకోగల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ ,బిజెపి పట్టణ కార్యదర్శి పి రమణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన దోస్తీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మైదుకూరు టిడిపి ఇంచార్జి టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, జనసేన ఇంచార్జి పందిటి మల్హోత్రా ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది.ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు. అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ జనసేన టిడిపి కలిసికట్టుగా పనిచేసే వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తాం మైదుకూరు నియోజకవర్గం అధికారం లేనప్పుడే మైదుకూరు నియోజకవర్గానికి 900 కోట్లు తెచ్చాను ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాను అన్నారు. అనంతరం మల్హోత్ర మాట్లాడుతూ వైసిపి గవర్నమెంట్ లో అభివృద్ధి శూన్యమని బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేసిన దాఖలు లేవని అభివృద్ధి శూన్యమని అన్నారు. 2024 లో పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించి తీరుతామని శపథం చేశారు. ఈ సమావేశంలో మైదుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల రాజీలేని పోరాటం

విశాలాంధ్ర-రాయచోటి:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థుల తమ హక్కుల పోరాటంలో ముందుండాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం(ఆర్ఎస్ వైఎఫ్)రాష్ట్ర సహాయ కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు పిలుపునిచ్చారు .. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నాడు ఆర్ఎస్ వైఎఫ్ రాయచోటి నూతన పట్టణ కమిటీనీ ఎన్నుకున్నారు. అనంతరం నూతన రాయచోటి పట్టణ కమిటీ 11మందిని ఎన్నుకున్నారు రాయచోటి పట్టణ అధ్యక్షుడు సాయికృష్ణ,ఉపాధ్యక్షులు అమర్నాథ్, షేక్ సమీర్ పట్టణ కార్యదర్శి గా నిసార్ సహాయ కార్యదర్శిగా యాసిన్,కార్తీక్, కమిటీ సభ్యులుగా శ్రవణ్ కుమార్, నిత్యానందన్,మౌలాలి,అబుఘహార్,నిరంజన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వైఎఫ్ అన్నమయ్య జిల్లా నాయకుడు వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలి

### - మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. రాయచోటి పట్టణం మాసాపేట రెడ్డివారిపల్లెలో శ్రీసీతారామాలయం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా గ్రామప్రజల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆలయంలోని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి ప్రసాదాలు స్వీకరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని, అప్పుడే సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు తరువాత ప్రసాద్ బాబు గారి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో చెంగలరాయుడు, సుగవాసి శ్రీనివాసులు,సుగవాసి జానకిరామ్,1వార్డ్ కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,కొట్టె లక్ష్మి పతి,సుగవాసి సత్య,సుగవాసి బలరాం,కొట్టె శేఖర్, సత్య, గిరి, గ్రామనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో పాత విధానానే కొనసాగించాలి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** రిజిస్ట్రేషన్‌లో శాఖలో ప్రైమ్ 2 పాయింట్ జీరో విధానాన్ని ప్రభుత్వం సత్వరమే ఉప సంహరించుకోవాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల14వ తేది నుంచి రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖలో ప్రైమ్ 2 పాయింట్ జీరో విధానాన్ని తీసుకు రావాలని నిర్ణయించం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చర్యలతో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. దస్తావేజు లేఖర్ల వ్యవస్థను లేకుండా చేయడంతో పాటు ఎవిడెన్స్ చట్టాన్ని కూడా తొలగించే విదానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. ప్రైమ్ 2 పాయింట్ జీరో విధానంతో దస్తావేజుల, ఉపాధి కోల్పోవడంతో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి ప్రజలు, తాము వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో విధానాన్ని అమలు చేయాలని ఆయన అలాగే పాత విధానాన్ని ఉంచాలని డిమాండ్ చేశారు.

## పిఎంజె 32వ షోరూం ప్రారంభం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలకు వారికి ఇష్టపడే రీతిలో ఎన్నో అద్భుతమైన డిజైన్లతో కడప నగరంలో 32.వ పీఎంజే డైమండ్ జ్యువెలరీ షోరూంను అందుబాటులోకి తెచ్చామని కంపెనీ ప్రతినిధులు రామ్‌రెడ్డి, మహేష్ శ్యాంసింగ్, షోరూం మేనేజర్ మధుసూదన్ రెడ్డిలు అన్నారు.శనివారం కడప నగరంలో నీ అంబేద్కర్ సర్కిల్ వద్ద కేఎఫ్సి ఎదురుగా నూతనంగా పీఎంజే డైమండ్ జ్యువెలర్స్ 32వ షోరూం ను వారు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ సందర్భంగా నగరంలోని ప్రముఖులు పిఎంజె డైమండ్స్ జువెలరీ షోరూమ్‌ను సందర్శించారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అద్భుతమైన డిజైన్లతో డైమండ్ పొందుపరిచ నా నెక్లెస్‌లు రింగులు ఆభరణాలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు షోరూం ఆర్టీసీ చైర్మన్ దుగాయ పల్లె మల్లికార్జునెడ్డి, వైసిపి నాయకులు గుమ్మ రాజేంద్ర నాద రెడ్డి, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్ రామ లక్ష్మణ్ రెడ్డి నాయకు లు సందర్శించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు కడప నగరంలో పిఎంజె డైమండ్ జ్యువలరీ షోరూమ్ ను ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు.

## జాతీయ సదస్సులే
## విద్యార్థి పరిశోధన జ్ఞానానికి ఆధారం

**విశాలాంధ్ర - రాజంపేట:**స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో శనివారం జరిగిన బయో ఫార్మా సంబాద్ 2023 అన్న జాతీయ సదస్సు నిర్వహణ రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్టర్ ఏపీ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ డాక్టర్ విలియం కేరి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ సదస్సులే అధ్యాపకుడికి, విద్యార్థికి పరిశోధన జ్ఞానానికి ఆధారం అని ఒక సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఒక నెల గ్రంథాలయం విద్య అభ్యసనకు సమానం అని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఈ సదస్సు హర్షనీయమని, కళాశాల ఔషధ మొక్కల తోటలో పలు మొక్కలతో ప్రదర్శన నిర్వహించి వాటి ఔషధ విలువలను తెలపాలని కోరారు.గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కార్యదర్శి సి.గంగిరెడ్డి, కోశాధికారి సి.అబి, షేక్ రెడ్డి, చైర్మన్ రామచంద్రా ండ్డి, డాక్టర్ పి.అనిత, కార్య క్రమ కార్యదర్శి ఎం.మధు, ఈ.గిరీష్ కుమార్, సమన్వయ కర్తలు డాక్టర్ ఎం.దీప, వై.ప్ర దీప్ కుమార్, డాక్టర్ డి.గిరి రాజశేఖర్, డాక్టర్ ఎం.ప్రమోద్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఇడుపులపాయ టు ఇచ్ఛాపురం

- వైనాట్ 175 కోసం పాదయాత్ర -జగన్ మళ్లీ సీఎం కావాలన్నదే ఆకాంక్ష
- ఎస్సీ కమిషనర్ మెంబర్ బసవరాజు వెల్లడి

**విశాలాంధ్ర-వేంపల్లె:** వైయస్సార్ జిల్లా వేంపల్లి మండలం ఇడుపులపాయ నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు ఎస్సీ కమిషనర్ మెంబర్ బసవరాజు పాదయాత్ర ప్రారంభించారు. శుక్రవారం ఇడుపులపాయలో ప్రారంభించిన ఆయన పాదయాత్ర శనివారం వేంపల్లికు చేరింది. వేంపల్లెకు విచ్చేసిన బసవరాజు బృందానికి సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు సంఘీభావం ప్రకటించి ఆయనతోపాటు కొంత దూరం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బసవరాజు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వై నాట్ 175 అన్న ముఖ్యమంత్రి జగన్ నినాదం ఫలించాలన్నదే నా కోరిక అన్నారు.175 సీట్లు వైసిపి అభ్యర్థులు సాధిస్తారని ఆ కోరికతోనే తాను పాదయాత్ర చేపట్టానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు విజయవంతం కావడంతో జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకు పోయిందన్నారు. బసవరాజు పాదయాత్ర విజయవంతం కావాలని, జగన్ లక్ష్యం నెరవేరాలని కోరుతూ బసవరాజును వైసీపీ నాయకులు ఆశీర్వదించారు. బసవరాజు బృందానికి సంఘీభావం ప్రకటించిన వారిలో పులివెందుల మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ జాకీర్, 6 వ సచివాలయ కన్వీనర్ నాగేష్, సునీల్, ముక్తియార్ వైసిపి నాయకులు ఉన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎమ్మెల్యేలను అడ్డుకోండి
## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

**విశాలాంధ్ర-నందలూరు :** ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా స్థానికంగా ఉన్న వైకాపా ఎమ్మెల్యేలను విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం నందలూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులిస్టులు, ఇతర సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి తల్లి జాయింట్ అకౌంట్ ఇవ్వమని అడగడం చాలా దారుణమని, ఎందుకంటే విద్యార్థులు ఎక్కడెక్కడో వేరే ప్రాంతాల్లో చదువుకుంటూ ఉంటారు, వారు వచ్చి కొత్తగా అకౌంట్ తీసుకోవడం అంటే ఇప్పుడు అయ్యే పరిస్థితి కాదు కేవలం జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను కాజేయడానికే ఈ జాయింట్ అకౌంట్ డ్రామా ఆడుతున్నారని అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను కలుపు కొని రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కోన శివప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మేడా, మున్సిపల్ చైర్మన్

**విశాలాంధ్ర -రాజంపేట:**రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మరియు రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాసులు రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఓపి వద్దకు వెళ్లి రోగులతో మాట్లాడి ఇక్కడి వైద్యులు రోగులకు సరైన వైద్యం అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను ఎక్స్రే యూనిట్ను తనిఖీ చేశారు. ఎక్స్రే యూనిట్లో ఎక్స్రే తీసే సమయంలో రోగి బెడ్ పైన కవర్ కూడా లేకపోవడంతో ఎక్స్రే అసిస్టెంట్ను కనీసం బెడ్ కవర్ కూడా లేకున్నా రోగులను బెడ్ పై పడుకోబెట్టి ఎక్స్రే ఎలా తీస్తున్నారని ప్రశ్నించారు ఇలా తీస్తే రోగులకు ఇన్ఫెక్షన్ వస్తుందని మందలించారు వెంటనే పద్ధతి మార్చుకోవాలని సూచించారు. గర్భవతులకు స్కానింగ్ సెంటర్ లేదని పలువురు మహిళలు ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆసుపత్రి సూపర్ పిలిపించి స్కానింగ్ సెంటర్ కు ప్రతిపాదనలు పంపించాలని నేను వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు శాఖ డైరెక్టర్ గుల్జార్ భాష ,మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, రాజంపేట పట్టణ జెసిఎస్ కన్వీనర్ వడ్డే రమణ, సీనియర్ వైసిపి నాయకులు శరత్ కుమార్ రాజు, హాస్పిటల్ డైరెక్టర్ జాకీర్, పోలి మురళి రెడ్డి , శంకర్ శెట్టి పట్టణ సిఐ మద్దయ్య ఆచారి, ఎస్సై ప్రసాద్ రెడ్డి, లతోపాటు వైద్యులు వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు పోలి మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ
### దాతల సహకారంతో పనులు

**విశాలాంధ్ర - యర్రగుంట్ల :** స్థానిక ముద్దనూరు రోడ్డులోని పోలీసు స్టేషన్ సమీపంలో గల వితంతువుల గది ముందు భాగాన గదుల నిర్మాణానికి శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి భూమిపూజ చేశారు. నడిఊరు రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో (దాతలు) ఇక్కడ 5 గదులను నిర్మించేందుకు శ్రీకారం జరిగింది. వీటి ద్వారా వచ్చే రాబడిని వితంతువుల గది నిర్వహణ, వాచ్‌మెన్ జీతభత్యాలు ఇతరత్రా ఖర్చులకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ద్వారా ఇలాంటి ప్రజా ఉపయోగకర పనులు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు. రామాలయం కమిటీ ప్రతినిధులు పనుల నిర్మాణ బాధ్యతను స్వీకరించడం హర్షనీయమన్నారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల సహకారంతో నిర్మించనున్న గదుల ద్వారా వచ్చే ఆదాయాన్ని దీని నిర్వహణ కొరకే వెచ్చించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో పాటు రామాలయం కమిటీ ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిశా చట్టంపై కాంపిటీషన్

**విశాలాంధ్ర - కమలాపురం :** నగరంలోని గ్రంథాలయం శాఖ వారోత్సవాల సందర్భంగా ఆ గ్రంథాలశాఖ అధికారిని నాగాంజలి దేవి ఆధ్వర్యంలో బాలయోగి గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ జి తులసమ్మ ఈ సందర్భంగా విద్యార్థిని దిశా చట్టంపై ఎలక్ట్రిషన్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందే దిశా చట్టంపై విద్యార్థినిలకు అవగాహన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుడు శేష నయన. గ్రంథాలయం జి. ఉమామహేశ్వరి టీ రెడ్డమ్మ గ్రంథాలయ సహాయకుడు రాజు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రా క్టర్లు పట్టివేత

**విశాలాంధ్ర - కమలాపురం :** మండల పరిధిలోని గంగవరం సమీపంలో గల పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానిక ఎస్సై ఋషికేశవరెడ్డి అదుపులోకి తీసుకున్నట్లుతెలిపారు. శనివారం సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్లి. వాహనాలను వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రేషన్ వాహనాలకు ప్రధాని పోటో అమర్చాలి



**విశాలాంధ్ర - రైల్వేకోడూరు:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రేషన్ వాహనాలకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోటో ను అమర్చడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి అదిష్టానం అదేశాల మేరకు శనివారం తాహశీల్దారు ప్రధాన కార్యాలయంలో బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాసు లోకేష్, జిల్లా అధ్యక్షులు వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు వాక్చర్ల సుబ్బారావు, యువమోర్చా నాయకులు సుబ్బు,గిరి తదితరులు కలసి రీసర్వే డిప్యూటీ తహశీల్దారు మానస కు వినతిపత్రం సమర్పించారు.రేషన్ వాహనాలకు ప్రధాని పోటో అమర్చక పోతే అందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.